897) భూపాలం / సామ

ప॥ గోవిందా మేల్కొనవయ్యా। కావించి భోగము కడమా నీకు ॥

చ॥ కమలజ చల్లని కాగిట తగిలి। సమరతి పాయగ జాలవూ।
కమలభవాదులు కడు నుతియింపగ। విమలపు శయనము విడువగలేవు ॥

చ॥ భూసతి తోడుత పొందులు మరిగి। వేసర విదె నీ వేడుకలా।
వాసవ ముఖ్యులు వాకిట నుండగ। పాసివుండ నని పవళించేవు ॥

చ॥ నీళామనసిజ లీలలు తగిలి। నాలితోడ మానగలేవు।
వేళాయెను శ్రీవేంకటనాథుడ। పాలించి దాసుల బ్రతికించగనూ ॥